సమయం సాయంత్రం ఐదుగంటలు.

"కౌంట్ డౌన్ సి(సె)క్స్" నెమ్మదిగా, సె క్సీగా చెప్పాడు కిరణ్ ప్రక్కనే కూర్చున్న పద్మతో. కిరణ్ అంటే ఖాళీ కిరణ్ కాదు. కొత్త పెళ్ళికొడుకు కిరణ్ అలాగే కొత్త పెళ్ళికూతురు పద్మ. ఒంటరిగ కూర్చుని తుంటరిగా మాట్లాడేసుకుంటున్నారనుకుంటున్నారా? అదేం లేదండోయ్ ! కొద్ది దూరంలోనే బంధువులు కూర్చున్నారు. అదేమన్నా పార్క్ అనుకుంటున్నారా? కాదండీ బాబు! దేవాలయం. రాత్రే పెళ్ళయింది. ఈ రోజు రాత్రి పదకొండు గంటలకు శోభనం. దేవలయానికి వచ్చి దర్శనానంతరం అందరూ వచ్చే మండపం మెట్లపై కూర్చుంటే వీరిద్దరూ దేవాలయాన్నీ చూస్తూ కొంచెం దూరంగా వచ్చి కూర్చుని 'శోభనాయణం' మొదలుపెట్టారు.

కౌంట్ డౌన్ దేనికో మీ కర్థమయ్యిందో లేదో కాని పద్మకు అర్థం చేసుకోవటానికి ఎక్కువ టైం పట్టలేదు. పెళ్ళికి ముందు కాలేజి వద్దకొచ్చి మాట్లాడినప్పటి మాటలు గుర్తుకొచ్చాయి పద్మకు.

★ ★ ★

"పద్మా నిన్నొదిలి పోవాలంటే భారంగుందోయ్ ! ఇంకా ముప్పైరెండ్రోజులు గడపాలంటే ... ఓ గాడ్! వరుణదేవుడు, వాయుదేవుడులా ఒక కాలదేవుడు కూడ ఉంటే బాగుండేది. ఈ కాలచక్రాన్ని గిరగిరా తిప్పేయి కాలదేవా! అని ప్రార్థించేవాళ్ళం. ఏమంటావ్?"

"మీలెక్క తప్పంటాను. ఇంకా ముప్పై ఒక్కరోజే ఉంది. ముప్పై రెండు కాదు" చెప్పింది పద్మ.

"నీ లెక్క ఇతరుల విషయంలో ఒప్పే. కాని కాబోయే దంపతుల విషయంలో మాత్రం తప్పంటాను" చెప్పాడు కిరణ్ ఉత్సాహంగా.

"అదెట్లా!" అడిగింది పద్మ ఆశ్చర్యంగ.

"ఎలాగంటే! కాబోయే దంపతులు పెళ్ళి రోజుకి కాకుండా దాని తరువాత రోజులు లెక్కించాలి అర్థమయ్యిందా?" చిలిపిగా చెప్పాడు.

పద్మ సిగ్గుల మొగ్గయింది.

"నాలెక్కే కరెక్ట్. ఎవరైనా పెళ్ళిరోజుకే లెక్కిస్తారు. కానీ..." పూర్తి చేయడానికి సిగ్గడ్డొచ్చింది పద్మకు.

"నీతో నేనేకీభవించను. పెళ్ళిలో శోభనం ఒక భాగమైనప్పటికి పెళ్ళి కంటే శోభనమే ముఖ్యమైనదని నా ఉద్దేశ్యం. శోభనం కోసమే పెళ్ళిగాని పెళ్ళికోసం శోభనం కాదు. అన్ని పెళ్ళిళ్ళకు ఫస్ట్‌నైట్ తప్పకుంటుంది. కాని అన్ని ఫస్ట్‌నైట్స్‌కి పెళ్ళి ఉండకపోవచ్చు.

శృతిమించుతున్నట్లు అనుమానం రావడంతో టాపిక్ మార్చే ఉద్దేశ్యంతో—

"నేనే అనుకున్నాను నీవు కూడ లెక్కిస్తున్నావన్న మాట రోజులు." అడిగాడు కిరణ్ .

"నేను లెక్కిస్తుంది పెళ్ళికోసమే" చెప్పింది పద్మ చిలిపిగ.

★ ★ ★

సిగ్గుతో మౌనంగానే ఉండిపోయింది పద్మ.

"ఏయ్ ! మాట్లాడు" అడిగాడు కిరణ్ తన కౌంట్ డౌన్ కాలికి ఏ రెస్పాన్సూ రాకపోవడంతో.

పద్మకు ఏంచెప్పాలో అర్థం కాలేదు. తన రెండు మోకాళ్ళపై చేతులనుంచి వాటిపై ముఖాన్ని ఆన్చి దూరంగా ఉన్న బంధువులు కూర్చున్న వైపు చూస్తుండిపోయింది పద్మ.

"రాణీగారేమాలోచిస్తున్నారో?"

పద్మ ముఖం సిగ్గు చిగురులను తొడుక్కోవటం గమనించాడీసారి కిరణ్ .

"కౌంట్ డౌన్ జీరో తరువాత జరగబోయే దాని కోసమాలోచిస్తున్నావా? డియర్!" చిలిపిగ అడిగాడు కిరణ్ .

"ఏం కాదు. కౌంట్ డౌన్ దేనికో నాకు తెలియదు" చెప్పింది పద్మ బిడియంగ.

"ఏయ్ ! నీకు తెలియదా? నీ శరీరపు ప్రతి కొమ్మకు, రెమ్మకు తెలుసు. నీ అనువణువు దాని కోసం ఎదురుచూస్తుంది. కావాలంటే ఇప్పుడు తడుపుకున్న నీ తడారిపోతున్న పెదవులనడుగు— నా పెదవుల చల్లని మకరంధం కోసం అవి చేసే నిరీక్షణను. నీ హిమాలయ శిఖరాగ్రాలను, కన్యాకుమారి కోనలోయల నడుగు— నా చేతి వేళ్ళ పరిగమల కోసం అవి చెందే విరహవేదనను. 'నా ఈ బందిఖానా నుండి విడిపించు ప్రభో!' అని వేడుకుంటున్న నీ బ్రాసియర్ హుక్ మొర నాలకించు."

"చాలు! చాలు! తెలుసని ఒప్పుకుంటున్నాను. ఇక మీరు ఆపండి."

"ఏంటోయ్! అంత కంగారు పడ్తున్నావ్. రాత్రికి జరగవలసినవి చాలా ఉన్నాయ్ . అప్పుడూ ఇలాగే గొడవ చేస్తావా."

"నో డౌట్" చెప్పింది పద్మ చిలిపిగ.

"ప్లాస్టర్ తెస్తానుగ"

"గొప్పే" చెప్పింది పద్మ ఉడుక్కుంటూ.

"ఔనూ! రాత్రి గదిలో పెట్టి తలుపేసిన తరువాత మనమేం చేయాలో నీకేమైనా అయిడియా ఉందా డియర్?"

"హాయిగ నిద్రపోవాలి. నాకిప్పుడే నిద్రమునకొస్తుంది" చెప్పింది పద్మ.

"నీవు చెబుతావా? నన్ను చెప్పమంటావా?"

"నేను మొన్న చూసిన 'అత్తకు అల్లుడు మామకు తోడల్లుడు' సినిమాలో తలుపులు మూసిన తరువాత అందమైన గార్డెన్స్‌కు వెళ్ళి డాన్స్ చేస్తూ డ్యూయెట్స్ పాడుకున్నారు. మనం కూడ..." కొంటెగ చెప్పింది పద్మ.

"అలాగైతే నేను చూసిన ఇంగ్లీష్ పిక్చర్— 'దివర్ల్డ్ ఈజ్ మ్యాడ్' లో ఫస్ట్‌నైట్‌లో ఏం చేసుకున్నారో చెప్పమంటావా?"

"ఆపండి. లేకపోతే నేనెళ్ళిపోతానిక్కడి నుండి" చెప్పింది పద్మ సీరియస్‌నెస్ నటిస్తూ ముంచుకొస్తున్న బిడియాన్ని దాచుకునే ప్రయత్నంలో.

"ఏంటోయ్ ! స్వీట్ నథింగ్స్‌కే కంగారు పడ్తున్నావ్. రాత్రి జరిగే స్వీట్ థింగ్స్‌కేం చేస్తావ్?"

ఈ లోపున దూరంగ ఉన్న బంధువులు వెళ్ళటానికి లేవడంతో ఇద్దరూ లేచి వాళ్ళతో బయలు దేరక తప్పలేదు.


★ ★ ★

కిరణ్ టైం చూసుకున్నాడు. ఏడుగంటలు కావస్తుంది. కాలం భారంగా గడుస్తున్నట్లనిపించింది కిరణ్ కు. 'కౌంట్ డౌన్ ఫోర్' చెప్పడం ఎలా అని ఆలోచించాడు. కాని డైరెక్ట్‌గా చెప్పే మార్గమేది కన్పించలేదు కిరణ్ కు. ఆ ఇంట్లో కొంచెం హుషారుగ ఓ పదేళ్ళ పాపను పిలిచి చిన్న చీటీపై 'కౌంట్ డౌన్ ఫోర్' అని వ్రాసి పద్మాంటికి ఇవ్వమని పంపించాడు. కాని ఆ చీటీ వెళ్ళి పద్మ ఫ్రెండ్స్ బృందం చేతిలో పడింది వాళ్ళంతా గోలచేసి పద్మనో ఆట పట్టించారు.

"ఏమో! పద్మా! గురువు గారు చాలా ఫాస్ట్ అనుకుంటానే" ఉడికిస్తూ అడిగింది ఓ ఫ్రెండ్.

"శిష్యురాలేమైనా స్లో అనుకుంటున్నావా?" మరొకరందుకున్నారు.

"రాత్రికి భూకంప తీవ్రత తారాస్థాయిలో ఉంటుందేమో? మన మెక్కడికైనా దూరంగా పోదామే" మరొక ఫ్రెండు చెప్పింది భయాన్ని




# కౌంట్ డౌన్

వటిస్తూ.

"నోర్మూయండి! అందరికీ తెలిసేలా అరుస్తారెందుకు!" విరుకోపం వటిస్తూ చెప్పింది పద్మ. అప్పటికే సిగ్గుతో ముదుముకుపోయింది.

"అప్పుడే ఏమయిందీ. గురువుగార్ని ఓ పట్టు పడతాం చూడవే!" అంటూ మరింత ఏడిపించారు పద్మను.

తరువాత కొత్త దంపతుల మధ్య నుండి బిడియాన్ని పోగొట్టే ఉద్దేశంతో ఆడించే కొన్ని లవ్ గేమ్స్ ఆడించారు. బిందెలో ఉంగరాన్ని వెతుక్కునే గేమ్ కిరణ్ కు చాలా ఇష్టం. కిరణ్ బెస్టాఫ్ త్రీ ఆడదామన్నాడు. దాన్ని మగవాళ్ళందరూ సమర్థించారు. ఎవరో 'గుడ్ అయిడియా' అని మెచ్చుకున్నారు కూడా. కాని ఆడవాళ్ళు దానికి ఒప్పుకోలేదు. వాళ్ళిద్దరికీ మధ్యలో ఉన్న ముసలాయన కిరణ్ భుజం తట్టి చెప్పాడు.



"నాయనా కిరణ్! బెస్టాఫ్ త్రీ రాత్రి శోభనం గదిలో ఆడుకొండి గాని ఇప్పుడు నాకేట్ పద్ధతిలోని కానిద్దాం" అనడంతో అందరూ గొల్లున నవ్వారు అతని సెన్సాఫ్ హ్యూమర్‌కి.

ఆ కార్యక్రమం పూర్తయిన తరువాత పద్మ చుట్టూ ఉన్న ఆమె ఫ్రెండ్స్ తన వైపు చూస్తూ ఏవో జోక్స్ వేసుకుని నవ్వుకోవడం గమనించాడు కిరణ్.

"ఏయ్! సుజీ! ఇప్పుడు టైమెంతే?" వాళ్ళలో ఎవరో అడిగారు మరొకరిని.

"ఎనిమిది కావస్తుందే" నవ్వుతూ చెప్పింది ఆమె కిరణ్ వైపు చూస్తూ.

"కౌంట్ డౌన్ చెప్పే టైమయ్యిందే" అంటూ అందరూ కిరణ్ వైపు చూసి ముసిముసి నవ్వులు నవ్వుకోవడం కిరణ్‌కు చాలా సిగ్గనిపించింది.

"పద్మా! 'కౌంట్ డౌన్ త్రినే" చెప్పారెవరో బిగ్గరగా.

కిరణ్‌కు పరిస్థితి అర్థమయ్యింది. తను వ్రాసిన చీటీ వెళ్ళి వాళ్ల చేతుల్లో పడిందనుకున్నాడు. మరలా అలాంటి ప్రయత్నం చేయకూడదనుకున్నాడు.

★ ★ ★

సప్పర్ ముగించి కుర్చీలో కూర్చుని రిలాక్స్ అవుతున్న కిరణ్‌కు చిన్న చీటీ పట్టుకొచ్చి ఇచ్చింది ఓ చిన్నపాప. దానిలో 'కౌంట్ డౌన్ వన్' అని వ్రాసింది. ఇది పద్మా ఫ్రెండ్స్ పనే అనుకున్నాడు కిరణ్.

టైం చూసుకున్నాడు కిరణ్. పది కావస్తుంది. వన్ మోర్ అవర్! యస్! వన్ అవర్! వన్ అవర్‌లో పద్మ నా సొంతం. ఆమె (శరీర) స్థిర, చరాస్థులు, అణువణువూ నా బిగి కౌగిలిలో బంధీలు. నిరీక్షణ! గత పదేళ్ళ నిరీక్షణ! ఫాంటసి! యస్! ఫాంటసీతోనే సరిపెట్టుకోవలసి వచ్చింది ఇన్నాళ్ళు. త్వరలో నా ఫాంటసీ నిజం కాబోతుంది. కిరణ్ మరలా టైం చూసుకున్నాడు. ఎక్కడి ముల్లు అక్కడే ఉన్నట్లు అనిపించింది. "ఎంత భారంగా గడుస్తుందీ కాలం. అహాయ! యస్ జలసీ! ఇట్ ఈజ్ టేకింగ్ ఇట్స్ ఓన్ టైం! బ్లడీ టైం!"

కౌంట్ డౌన్ జీరో తరువాత కూడ ఇట్లా నత్తనడక నడిస్తే ఎవరు కాదంటారు. కాని అప్పుడు లేడిలా ఉరుకులు, పరుగులు పెడ్తుంది. "డబుల్ స్టాండర్డ్!"

ఎవరో పిలిస్తే ఈ లోకంలోకొచ్చాడు కిరణ్. తరువాత జరిపిన సంప్రదాయ, పూజా కార్యక్రమాలతో టైం వేగంగానే గడిచిపోయింది కిరణ్‌కు.

ఇప్పుడు శోభనం గదిలో పద్మ రాకకై ఎదురు చూస్తున్నాడు కిరణ్. టేబుల్‌పై ఉంచిన అగర్‌బత్తీల సుగంధ పరిమళాల నాస్వాదిస్తూ, మంచంపై చల్లిన మరులుగొల్పే మల్లెల మత్తులో ఏదో తెలియని లోకాలలోకి వెళ్తున్నట్లుంది కిరణ్‌కు.

ఆనకట్ట వద్ద వరద నీటి మట్టం పెరిగినట్లు క్షణక్షణానికి ఎక్సైట్‌మెంట్ పెరుగుతూనే ఉంది కిరణ్‌కు. క్షణమొక యుగంలా గడుస్తుంది.

త్వరలో! కొద్ది క్షణాలలో!

పద్మా! నేనూ! యస్! ఇద్దరం!

ఏకాంతంగ! నగ్నంగ! హత్తుకుపోయి! చిత్తుగ, మత్తుగ మైమరచి! ఓహ్ ఎన్నాళ్ళ నిరీక్షణ! ఎంత విరహ తాపం!

ఆ పొందుకోసం! ఆ విందుకోసం!

నోరూరించే ఆ చాక్లెట్ పెదవులు! మత్తును చిలికించే ఆ చిలిపి కళ్ళు. గుండె లోతుల్లో అల్లకల్లోలాన్ని సృష్టించే కనీ కనిపించనీ, కదిలీ కదలని ఆ బంగారు వన్నె ఎత్తులు. గుండెల్లో అగాధాలను సృష్టించే శివలింగానికి ముందు నందిలా ఆ లోతైన నాభి. మానవ సముద్రంలో కల్లోల కెరటాలను రేపి నడుం చుట్టూ ఉండే ఆ అలల వంటి వయ్యారి వంపులు. ముందు నుండి వేసిన చిత్రవధ చాలదన్నట్లు, వెనుక నుండి ఉడికించి ఊరించి, వెక్కిరించే ఆ విశాలమైన నాట్య ద్వయం.

దూరం నుండి ఏదో అలికిడి వినిపిస్తుంటే ఈ లోకంలోకి వచ్చాడు కిరణ్. దూరంగ అందరూ కూడి మాట్లాడుకుంటున్నట్లనిపించింది. వెళ్ళి చూద్దామనుకున్నాడు. కాని ఎవరో ఆ గదివైపు వస్తున్నట్లు అనిపించింది కిరణ్‌కు. పద్మ ఫ్రెండ్స్ గదిలోకొచ్చి చిన్న చీటి ఇచ్చి ముసిముసిగ నవ్వుకుంటూ వెళ్ళిపోయారు.

ఎంతో ఉత్సుకతతో చీటి విప్పిన కిరణ్ షాక్ తిన్నాడు. గండిపడినప్పుడు ఆనకట్ట వద్ద నీటి మట్టం ఒక్కసారిగ డౌన్ అయినట్లు అయిపోయాడు కిరణ్. దానిలో ఇలా వ్రాసి ఉంది.

"కౌంట్ డౌన్ సెవెన్‌టీ టు."

"వుయార్ వెరీ సారీ." ◇

## మా ఆయన

కావ్య: మంజులా మీ చీరలు భలే తెల్లగా రమణీయంగా ఉంటాయి ఏ సబ్బువాడుతారూ?

మంజుల: సబ్బులేదూ పొడులేదు. మా ఆయన ఉతుకుతాడు అదీ సంగతి.

— బలకటి రత్నబాబూరావు,

## మృగాలుగా మారిన మనుషులు

మహాత్మాగాంధీ 1948 జనవరి 30వ తేదీన సాయంత్రం 5.13 నిమిషాలకు నాథూరామ్ గాడ్సే తుపాకీ గుళ్ళకు బలి.

కెన్నడీని 1963 నవంబర్ 22 మధ్యాహ్నం 12.30 నిమిషాలకు కార్లో వెళుతుండగా డల్లాస్‌లో కల్చి చంపారు.

కాంగో నాయకుడు 'లుముందా'ను 1961లో ఘోరాతి ఘోరంగా హత్య చేశారు.

ఆస్ట్రేలియా ఛాన్సలర్ బెర్డు డాల్ఫాను 1934లో నాజీలు అతి దారుణంగా హత్య చేశారు.

మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ 1968 ఏప్రిల్ 4వ తేదీ సాయంత్రం 6 గంటలకు 'జేమ్స్‌ఎర్ల్‌రే' అనబడే హంతకుడి చేతిలో హతమయ్యాడు.

సౌదీ అరేబియా రాజు 'ఫైసల్'ను 1975 మార్చి 25 మధ్యాహ్నం అతగాడి మేనల్లుడైన ముసాద్ హత్య చేశాడు.

సిరియా అధ్యక్షుడు 'హిన్నాజైమ్' 1949 ఆగస్టులో సైనికులు జరిపిన తిరుగుబాటు వల్ల చనిపోయాడు.

ఎమెన్ అరబ్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ 'అహ్మద్‌హుస్సేన్'ను పార్సిల్‌లో బాంబు పెట్టి 1978 జూన్‌లో హత్య గావించారు.

'జియాఉర్ రహ్మాన్'ను 1981 మే 30న సైనికులు తిరుగుబాటు చేసి చంపారు.

'బంగ్లాబంధు' అనబడే ఆ దేశ అధ్యక్షుడు 'ముజిబుర్ రహమాన్'ను 1975 ఆగస్టు 15న కుటుంబ సభ్యులతో ఇద్దరు కూతుళ్ళు తప్ప మిగిలిన వారంతా చంపబడ్డారు.

భారత ప్రధాని శ్రీమతి 'ఇందిరా గాంధీ'ని 1984 అక్టోబర్ 30న అతి దారుణంగా తుపాకీతో కాల్చి చంపారు.

'రాజీవ్‌గాంధీ'ని 1991 మే 21న మద్రాస్‌లో ఎన్నికల ప్రసంగం చెబుతుండగా బాంబు పేల్చి ఘోరాతి ఘోరంగా చంపారు.

సేకరణ: వల్లాల శ్రీనివాస్‌రావు